క్లుప్తంగా

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం



హసన్‌పర్తి: గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ చేపడుతున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ కొనియాడారు. రెడ్ క్రాస్ హనుమకొండ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలం గంటూరుపల్లిలో బుధవారం సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెలా గ్రామానికి వైద్యులు వచ్చి వృద్ధులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఉచిత సంచార వైద్య శిబిరాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కోశాధికారి పాపిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన శిబిరంలో డాక్టర్ కిషన్ రావు, డాక్టర్ మదన్ మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది శివకుమార్, సాగర్, సతీష్, రమేష్, పోశాలు, స్థానికులు పెద్ద మల్లారెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో సహస్ర ప్రతిభ



హసన్‌పర్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన ప్రపంచ తెలుగు బాలల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో నగరంలోని ఎస్వీఆర్ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎం.సహస్ర ప్రతిభ కనబరిచింది. కూచిపూడి నృత్యంలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి తెలిపారు. బొంపల్లి సుధీర్‌రావు వద్ద పదేళ్లుగా సహస్ర శిక్షణ పొందుతోంది.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు



కాశిబుగ్గ: మంగళవారం రాత్రి అమావాస్యను పురస్కరించుకుని వరంగల్ దయానందకాలనీ సమీపంలోని కనకదుర్గామాత దేవాలయంలోని స్వర్ణాకర్షణ కాలభైరవుడికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం చేయించి పూజలు జరిపారు. పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సురేష్‌కుమార్, ప్రభాకర్, శారద, అర్చకులు శ్రవణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

రేపు 'ఎమ్మార్పీఎస్' సమావేశం



హన్మకొండ: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల సమావేశాన్ని ఈనెల 15న నిర్వహిస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మందకుమార్ మాదిగ తెలిపారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హనుమకొండ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, నాయకులు జన్ను దినేష్ మాదిగ, మంద రాజు మాదిగ, బండారి సురేందర్ మాదిగ, బొడ్డు శాంతిసాగర్ మాదిగ, రాజారపు భిక్షపతి, బొక్కల నారాయణ మాదిగ, ఆకారపు మురళి మాదిగ, తోట శ్రీనివాస్ మాదిగ, మల్లేష్ మాదిగ, మంద స్వరాజ్ మాదిగ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ



ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని రెనాల్డ్స్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం నాసా కిట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ హాజరై మాట్లాడారు. ఇటీవల ఇస్రో ప్రవేశపెట్టిన చంద్రయాన్ -3 విజయవంతం, నాసా సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం నాసా కిట్లు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, శ్రీవిద్య, మహేష్, శ్రీహరి, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, సతీష్, రాజు, ప్రసాద్, రహీమ్, పోశాల పద్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాశిబుగ్గ: బీజేపీ 26వ డివిజన్ నాయకుడు కూచన సంతోష్(45) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బుధవారం నివాళులర్పించి, బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు.

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి అభినందనల వెల్లువ



హన్మకొండ: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానిస్తున్న ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు



కాజీపేట రూరల్: కేక్ కట్ చేస్తున్న బిషప్ ఉడుములబాల, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు కలిశారు. హనుమకొండ సర్క్యూట్ హౌస్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో జర్నలిస్టులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి నివేశన స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కన్వీనర్ కొల్ల కృష్ణకుమార్, కో కన్వీనర్లు బొమ్మగాని ఆదర్శ్‌కుమార్, అలువాల సదాశివుడు, కట్కూరి రవికుమార్, కంకనాల సంతోష్, సలహాదారులు నాయకపు సుభాష్, బొల్లారపు సదయ్య, సభ్యులు సోమిడి అంజన్‌రావు, బీ.రాజేందర్, దుంపల పవన్, అర్షం రాజ్‌కుమార్, విష్ణు, ఎడ్ల హరీష్, నాగరాజు, రజాక్, విజేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వరంగల్ క్లబ్ సభ్యులు

హన్మకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని వరంగల్ (ఆఫీసర్స్) క్లబ్ సభ్యులు కలిశారు. హనుమకొండలోని సర్క్యూట్ హౌస్‌లో క్లబ్ జాయింట్ సెక్రటరీ చెరుకు వెంకట రాజిరెడ్డి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు జయాకర్, క్లబ్ సభ్యులు రాశెట్టి కుమార్, శ్రావణ్, భాస్కర్ రాజు, రాజు, నర్సయ్య, సంతప్, తదితరులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్ల అభినందన

హన్మకొండ: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని టీఎన్జీవోస్ యూనియన్ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. హనుమకొండలోని సర్క్యూట్ హౌస్‌లో ఆయనను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు సుష్మచంద్ర, మనోహర, హేమలత, సంధ్యారెడ్డి, కళావతి, మమత, మంగళగౌరి, వై.రమ, స్వరూప, శారద, రమాదేవి, వాణి, విజయశీల తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి సహకరించాలి

విద్యారణ్యపురి: విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సదాశివరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ పెండెం రాజు కోరారు. హనుమకొండలో రాజేందర్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కిరణ్‌కుమార్, బాధ్యులు సీహెచ్ లింగారావు, చంద్రయ్య, బ్రహ్మచారి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, మెరుగు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన సీనియర్ సిటిజన్లు

హసన్‌పర్తి: ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేగా ఎన్నికైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విద్యారణ్యపురి సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తేరాల యుగేందర్, సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర్, సభ్యులు సాంబయ్య, యాదగిరి, మలహార్‌రావు, రాజమౌళి, శ్రీనివాస్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాయినిని సన్మానించిన క్రిస్టియన్లు

కాజీపేట రూరల్: కాజీపేట ఫాతిమా బిషప్‌హౌస్‌లో బుధవారం జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఓరుగల్లు మేత్రాసనం పీఠాధిపతి బిషప్ ఉడుముల బాలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డిని బిషప్, ఫాదర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ సభ్యుడు ఈవీ.శ్రీనివాస్‌రావు, ఫాదర్లు జోసెఫ్ అనుకిరణ్, నారాయణరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మారెడ్డి, సంగాల ప్రణీత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన నాయకులు



వరంగల్: బొకే ఇస్తూ..



హన్మకొండ: మంత్రితో..



ఖిలా వరంగల్: పుష్పగుచ్ఛం అందజేస్తూ..

వరంగల్: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాం రాజేష్, బత్తుల నవీన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సురేఖను కలిసిన ఈఈయూ నాయకులు

హన్మకొండ: రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖమంత్రి కొండా సురేఖను తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌ఈఈయూ) -327 నాయకులు కలిశారు. హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖను రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ప్రభాకర్, రాష్ట్ర నాయకుడు రవీందర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నాయకుల అభినందనలు

ఖిలా వరంగల్: మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొండా సురేఖను హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో వరంగల్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తంగళ్ల దేవేందర్, బాషకార్ల రజనీకుమార్, ఎండీ.యాకూబ్ పాషా, కోలా నాగరాజు తదితరులు ఉన్నారు.

వర్సిటీ సమస్యలను పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: మంత్రి కొండా సురేఖను కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సోల్తి కిరణ్‌గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే నాగరాజుకు శుభాకాంక్షలు



హన్మకొండ: ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు



కాజీపేట అర్బన్: సన్మానిస్తున్న సభ్యులు

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికైన కేఆర్.నాగరాజును ఏసీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు త్రిశూల్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ రషీద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కడిపికొండ వాసులు

కాజీపేట అర్బన్: ఎమ్మెల్యే నాగరాజును కడిపికొండ పంబాల మాల కుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కొండూరి కిశోర్, సతీష్, పోచయ్య, ఆనందం పాల్గొన్నారు.

విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అభినందనలు

హన్మకొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిశారు. హనుమకొండ సుబేదారిలోని స్వగృహంలో ఎమ్మెల్యేను అసోసియేషన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి బక్క దానయ్య, ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు, తౌర్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎస్.కుమారస్వామి. నాయకులు కే.కృష్ణ, రవి, విజయరాజు, విజయ్, చలపతి బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల్లో బీజేపీపై ఆదరణ పెరిగింది



సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

వరంగల్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఓటమి పాలైనా పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. ఓసిటీలోని ప్రదీప్‌రావు ఇంటిలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, అభ్యర్థుల విజయం కోసం పనిచేసిన నాయకులు పాల్గొని ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లపై సమీక్షించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయడం వల్ల ప్రజల మద్దతు అనూహ్యంగా పెరిగిందని అన్నారు. పార్టీ విజయం కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ గెలుపు కోసం ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రబారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్‌రెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, చిటూరి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గాడిపెల్లి రాజేశ్వరరావు, రేసు శ్రీనివాస్, బాకం హరిశంకర్, నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం..



నయింనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో కమిటీ బాధ్యులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గ్రేటర్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు త్వరలో ప్రెస్ క్లబ్‌కు వస్తామన్నారు. ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, వైస్ ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రెటరీలు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

రైతులకు పలు పంటలపై అవగాహన



పంటల పటం గురించి వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కరీమాబాద్: గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో మామునూరులో పంటల సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకేలో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి విశ్వవిద్యాలయ వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నక్ష, వనరుల పటం, సమస్యల చెట్టు, కాలక్రమం పటం వంటి పటాలను నేలపై చిత్రించి ప్రదర్శించారు. ఈక్రమంలోనే గ్రామంలో వనరుల కొరత, నీటి సమస్య, మురుగు నీరు, కూలీల కొరత సమస్యల గురించి రైతులు వివరించారు. సమస్యలను ఎలా అధిగమించాలో రాజన్న సూచించారు. తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, అరుణజ్యోతి, రాజు, శశాంక్, సాయికిరణ్, గణేష్, రైతు కమిటీ అధ్యక్షుడు రేగురి రఘుకుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బండి సాంబయ్య యాదవ్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు డిటెన్షన్ ఎత్తివేయాలి



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల విద్యార్థులకు డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలని హనుమకొండ జిల్లాస్వేరో స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సాయికుమార్, బాధ్యులు బుధవారం యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ సంవత్సరంలో మూడు, నాలుగు సబ్జెక్టులు ఫెయిల్ అయితే డిటెన్షన్ పద్ధతిని కొనసాగిస్తున్నారని, దీంతో కొందరు విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలని విన్నవించారు. శివకుమార్, సిద్ధు, అనుఫ్, రాజ్‌కుమార్, వెంకటేష్, రాకేష్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజలు



కాజీపేట: శ్వేతార్క ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మడికొండ: మెట్టుగుట్టపై ..

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో బుధవారం పోలి స్వర్గం పూజలు నిర్వహించారు. గణపతి, గౌరి పూజలను ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయిన వోలు రాధాకృష్ణశర్మ జరిపించారు. కార్తీక మాసోత్సవ పూజలు ముగిసిన అనంతరం ప్రతిఏటా క్రమం తప్పకుండా ఆలయంలో పోలి స్వర్గం పూజలు జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. దీపం పూజలు నిర్వహించి నది జలాల్లో వదిలేశారు. ధనుర్మాస ఉత్సవాల ఇన్‌చార్జ్ సునందతో కలిసి గోపిక టీం సభ్యులు, కార్యకర్తలు కరపత్రాలను ఆవిష్కరించారు.

మెట్టుగుట్టపై గౌరీ ప్రత్యేక పూజలు

మడికొండ: కాజీపేట మండలం మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో గౌరీనక్తం సందర్భంగా ఆలయాల్లో బుధవారం ఉదయం 9గంటలకు అమ్మవారికి పూర్ణాభిషేకం, చతుష్టి పూజ, కనకంబరాలతో లక్ష పుష్పార్చన, నీరాజనం, మంత్ర పుష్పాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషభారతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



కాశీ విశ్వేశ్వరాలయంలో కుంకుమ పూజ

కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో..

కాశిబుగ్గ: మార్గశిర మాసం మొదటిరోజు గౌరి నక్తం, పోలి పాడ్యమిని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వరాలయంలో అన్నపూర్ణదేవి వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. అలాగే, లేబర్‌కాలనీలోని పంచముఖ నాగ వీరేశ్వరాలయంలో ఆలయ అర్చకులు శివశ్రీ భోగేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరటి దొప్పలలో దీపాలు వెలిగించి సమీపంలోని చెరువుల్లో విడిచిపెట్టి పూజలు చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

కాశిబుగ్గ: యువజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలోని గ్రెయిన్ మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. యెరోళ్ల జీవన్‌కుమార్ జ్ఞాపకార్థం మృతుడి భార్య ఫీబ జీవన్‌కుమార్ విద్యార్థులకు అందజేశారు. యూత్ సభ్యులు ఎల్. సునీల్‌కుమార్, రామకృష్ణ, రంజిత్‌కుమార్ పాల్గొను.

కలగానే 'మినీ ఎంజీఎం'!

- వర్ధన్నపేట ఆస్పత్రి పనుల టెండర్‌లో జాప్యం
- నాలుగు నెలల క్రితమే రూ.24 కోట్ల నిధుల కేటాయింపు
- 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తే మెరుగైన వైద్య సేవలు
- ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు దృష్టి సారిస్తేనే ఆరోగ్య రక్ష
- కలెక్టర్‌తో సమన్వయం చేసి ముందుకెళ్లాలని ప్రజల విజ్ఞప్తి

సాక్షి, వరంగల్ : వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంగా చేపట్టిన 'మినీ ఎంజీఎం' ఆస్పత్రి నిర్మాణ పనులు ఇంకా పట్టాలెక్కడం లేదు. ఇక్కడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినా నిర్మాణ పనుల విషయంలో మాత్రం ఆలస్యం అవుతోంది. నియోజకవర్గ కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల ప్రజలకు ఉపయోగపడే ఈ ఆస్పత్రి నిర్మాణానికి నాలుగు నెలల క్రితం అప్పటి ప్రభుత్వం రూ.24 కోట్లు కేటాయించినా ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తికాలేదు. దీంతో అత్యవసర వైద్య సేవలు అందకపోవడంతో ప్రజలు, రోగులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి వెళ్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 30 పడకల వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ గత ప్రభుత్వం నిధులు కేటాయించింది. దాదాపు నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకు టెండర్ ప్రక్రియ ముందుకెళ్లకపోవడంతో ఈ మినీ ఆస్పత్రి సేవల కోసం ఇంకెంత కాలం వేచి చూడాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఈ ఆస్పత్రిపై దృష్టి సారించి కలెక్టర్ ప్రావీణ్యతో పాటు సంబంధిత వైద్యావిభాగ ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

అత్యవసర సేవలకు ఎంజీఎం ఆస్పత్రికే..



వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకలు, 45 మంది సిబ్బందితో రోగులకు సేవలందిస్తోంది. సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక రోగులకు సంబంధించిన వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి. అత్యవసర వైద్యసేవల కోసం మళ్లీ వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. గోల్డెన్ అవర్‌లో రోగుల ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో అత్యవసర వైద్యసేవలను కూడా అందించేందుకు సీహెచ్‌సీని అప్ గ్రేడ్ చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఈ ఆస్పత్రి సేవలపై నీలినీడలు కమ్ముకున్నాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుండడంతో ఈ ఆస్పత్రిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



100 పడకల ఆస్పత్రి నిర్మిస్తే వర్ధన్నపేట చుట్టుపక్కల ఉండే పంచాయతీలు, తండాల్లోని ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని వర్ధన్నపేటకు చెందిన సమ్మయ్య పేర్కొంటున్నారు.

మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి



100 పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తే వేలాది మందికి మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. అత్యవసర సేవలతో పాటు జనరల్ సర్జరీలు, ఈఎన్‌టీ, చెవి, ముక్కు, గొంతు, కన్ను ఆపరేషన్లు చేయవచ్చు. ఆర్థోపెడిక్ వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి. చర్మసంబంధిత, మానసిక వ్యాధులకు స్పెషలైజ్డ్ డాక్టర్లు ఉంటారు. ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.

- డాక్టర్ నరసింహస్వామి, వర్ధన్నపేట ఆస్పత్రి, సూపరింటెండెంట్

ఆలయ సందర్శన

ధర్మసాగర్: ముప్పారం శ్రీముఖ్యనాథస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆలయ ట్రస్టు చైర్మన్ శివసాని ప్రవీణ్‌రవీంద్ర ఆలయ చరిత్రను వివరించారు. రెండేళ్లుగా ఆలయంలో జరుగుతున్న భక్తుల పూజలు, ఇటీవల పూర్తి అయిన ముఖ్యనాథస్వామి పునఃప్రతిష్ఠాపన గురించి వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, నర్సింహస్వామి, యాదగిరి, భిక్షపతి, శ్రీనివాస్, మల్లయ్య, ఫారెస్టు బీట్ అధికారులు బలరామ్, రతన్‌లాల్, పాల్గొన్నారు.